## ఎంపీటీసీ స్థానాల ముసాయిదా జాబితా విడుదల

బోథ్, జనవరి 30: ఆదిలాబాద్ జిల్లా బోథ్, కొత్తగా ఏర్పడిన సొనాల మండలాల పరిధిలో ఎంపీటీసీ స్థానాలను పెంచుతూ గురువారం ముసాయిదా జాబితా విడుదల చేసినట్లు ఎంపీడీవో రమేశ్ తెలిపారు. ఇది వరకు బోథ్ మండల పరిధిలో 14 ఎంపీటీసీ స్థానాలు ఉండగా ప్రస్తుతం ఒక స్థానం పెరిగి 15కు చేరుకున్నట్లు పేర్కొన్నారు. బోథ్ మండల పరిధిలో బాబెర, కరత్వాడ, అందూర్, బోథ్-1, బోథ్-2, బోథ్-3, కౌఠ(బీ), పొచ్చెర, ధన్నూర్(బీ), కన్గుట్ట ఎంపీటీసీ స్థానాలుగా విభజించినట్లు పేర్కొన్నారు. సొనాల పరిధిలో పార్డి(కే), చింతల్‌బోరి, గుర్రాలతండా, సొనాల, సాకేర ఎంపీటీసీ స్థానాలుగా విభజించినట్లు పేర్కొన్నారు. భౌగోళిక పరిస్థితులకు అనుగుణంగా ఎంపీటీసీ స్థానాలను విభజించినట్లు పేర్కొన్నారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే శుక్రవారం సాయంత్రం వరకు తెలపాలని ఎంపీడీవో సూచించారు.

## నిర్మల్ మున్సిపల్ కమిషనర్‌గా జగదీశ్వర్ గౌడ్


బాధ్యతలు స్వీకరించిన జగదీశ్వర్ గౌడ్

నిర్మల్ అర్బన్, జనవరి 30 : నిర్మల్ పురపాలక సంఘం కమిషనర్‌గా జగదీశ్వర్ గౌడ్‌ను నియమిస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జగిత్యాల జిల్లా రాయికల్ కమిషనర్‌గా పని చేస్తున్న జగదీశ్వర్ గౌడ్‌ను నిర్మల్ మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ చేస్తూ పోస్టింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన ఆయనకు కార్యాలయ ఉద్యోగులు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు.

## తృటిలో తప్పిన ప్రమాదం

గుడిహత్నూర్, జనవరి 30 : ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్‌లోని జైభీంనగర్ కాలనీ ఎదురుగా జాతీయ రహదారి మూలమలుపు వద్ద గురువారం గుర్తు తెలియని వాహనం కారును ఢీ కొనడంతో కారు బోల్తా పడింది. నాగ్‌పూర్ నుంచి హైదరాబాద్‌కు కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు సీట్‌బెల్టు పెట్టుకోవడంతో ఎలాంటి గాయాలుకాకుండా సురక్షితంగా బయటపడడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

## పదో తరగతి పరీక్షలపై దృష్టి సారించాలి

ముథోల్, జనవరి 30 : విద్యార్థులు పదో తరగతి పరీక్షలపై ప్రత్యేక దృష్టి సారించే విధంగా చూడాలని ఎంఈవో రమణారెడ్డి అన్నారు. నిర్మల్ జిల్లా ముథోల్ మండలం ఆష్టా గ్రామంలోని జడ్పీహెచ్‌ఎస్ హైస్కూల్‌లో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థులు వంద శాతం మార్కులు వచ్చే విధంగా చూడాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కేంద్ర టెలికాం సలహా కమిటీ సభ్యుడిగా రమేశ్

కడెం, జనవరి 30: ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలోని కేంద్ర ప్రభుత్వ టెలికమ్యూనికేషన్ మంత్రిత్వ శాఖ బీఎస్ఎన్ఎల్ సలహా కమిటీ సభ్యుడిగా నిర్మల్ జిల్లా కడెం మండలంలోని మాసాయిపేట గ్రామానికి చెందిన బుర్ర రమేశ్‌గౌడ్‌ను నియమించారు. గురువారం ఎంపీ నగేశ్ నియామక పత్రం అందజేశారు. తన నియామకానికి కృషి చేసిన ఎంపీ నగేశ్‌కు రమేశ్‌గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

## రుణాల రికవరీలో నిర్లక్ష్యం చేయవద్దు

భైంసాటౌన్, జనవరి 30 : రుణాల రికవరీలో విషయంలో నిర్లక్ష్యం చేయవద్దని నిర్మల్ డీఆర్డీవో విజయలక్ష్మి అన్నారు. గురువారం భైంసాలో డివిజన్ పరిధిలోని ఏడు మండలాల ఐకేపీ, ఏపీఎం, సీసీలతో సమావేశం నిర్వహించారు. స్త్రీనిధి రుణాల రికవరీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఐకేపీ సిబ్బంది క్షేత్ర స్థాయిలో వెళ్లి స్వయం సహాయక సంఘాల మహిళలతో కలిసి చర్చించాలన్నారు. మార్చి చివరి వరకు రుణాలు రికవరీ అయ్యే విధంగా చూడాలని సూచించారు. కారక్రమంలో డీపీఎం సాయిప్రసాద్, ఆర్ఎం సరిత పాల్గొన్నారు.


## యువత అన్ని రంగాల్లో రాణించాలి

ఇంద్రవెల్లి, జనవరి 30: గ్రామీణ ప్రాంతంలోని యువత చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని నాగోబా ఆలయ కమిటీ చైర్మన్ మెస్రం ఆనంద్‌రావ్ అన్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా కేస్లాపూర్‌లోని నాగోబా జాతరలో ఆటలపోటీల సందర్భంగా ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## బాలుడిపై ఫోక్సో కేసు

ఎదులాపురం, జనవరి 30: ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ హాస్టల్‌లో చదువుకుంటున్న 11 ఏళ్ల బాలుడిపై 15 ఏళ్ల బాలుడు లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటన రెండు రోజుల క్రితం జరుగగా గురువారం వెలుగులోకి వచ్చింది.11 ఏళ్ల బాలుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు 15 ఏళ్ల బాలుడిపై ఫోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ముజాహిద్ తెలిపారు.

## మున్సిపల్ కార్యాలయం తనిఖీ


అధికారులతో మాట్లాడుతున్న ఆర్‌జేడీ

నిర్మల్ అర్బన్, జనవరి 30: నిర్మల్‌లోని మున్సిపల్ కార్యాలయాన్ని వరంగల్ రీజినల్ జాయింట్ డైరెక్టర్ షహి మసూద్ తనిఖీ చేశారు. ప్రతి డిపార్ట్‌మెంట్, రికార్డులను పరిశీలించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని సమయపాలన పాటిస్తూ విధులకు హాజరుకావాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మున్సిపల్ పన్నుల వసూలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. మార్చిలోపు 100 శాతం పన్నులు వసూలు చేయాలని సూచించారు. ఆయన వెంట డీఈ హరి భువన్, ఉద్యోగులు ఉన్నారు.

## డీఎంఈకి సన్మానం

ఎదులాపురం, జనవరి 30: ఇటీవల నూతనంగా (డీఎంఈ) డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ నరేంద్ర కుమార్ బాధ్యతలు స్వీకరించారు. గురువారం హైదరాబాద్‌లోని డీఎంఈ కార్యాలయంలో ఆయనను ఆదిలాబాద్ రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్‌మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. రిమ్స్ సూపర్ స్పెషాలిటీలో కార్డియాలజిస్ట్ నియమించాలని కోరారు. అలాగే ఎమ్మారై ప్రారంభించేందుకు రావాలని కోరారు. రిమ్స్ అభివృద్ధిపై చర్చించారు. డీఎంఈ సానుకూలంగా స్పందించినట్లు రిమ్స్ డైరెక్టర్ తెలిపారు.


గుడిహత్నూర్‌లో..


ఉట్నూర్‌లో..


కుంటాలలో..


కుభీర్‌లో..

# ‘420’ హామీల పేరిట కాంగ్రెస్ మోసం

- సర్కారుపై బీఆర్ఎస్ ఆగ్రహ జ్వాల
- హామీల అమలు కోసం కేటీఆర్ పిలుపుతో నిరసనలు
- ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల వ్యాప్తంగా గాంధీజీ విగ్రహాలు, చిత్రపటాలకు వినతులు


బోథ్: గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఎదులాపురం,జనవరి 30 : ప్రజలను మోసం చేయడమే కాంగ్రెస్ పార్టీ అజెండా అని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అజయ్ విమర్శించారు. 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 420 రోజులు పూర్తయిన హామీలు అమలు చేయడం లేదంటూ గురువారం ఆదిలాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని గాంధీ చౌక్‌లో గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పూర్తి స్థాయిలో ఎక్కడ కూడ రైతు రుణమాఫీ కాలేదన్నారు. ప్రభుత్వం ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు అందజేస్తామని ఇంటింటికీ అధికారులు తిరుగుతూ లబ్ధిదారులను గుర్తించారని అన్నారు. మళ్లీ ప్రభుత్వం మాట మార్చుకుని మండలానికి ఒక్క గ్రామంలోనే నాలుగు గ్యారెంటీలను పూర్తి స్థాయిలో అమలు చేస్తుండడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని రానున్న రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నారాయణ, నాయకులు యూనిస్ అక్బానీ, సాజీదుద్దీన్, సలీమ్, గంద్రత్ రమేశ్, జగదీశ్, సతీశ్, కుమ్రరాజు, కొండ గణేశ్, దమ్మపాల్, పందిరి భూమన్న, లక్ష్మణ్, శివకుమార్, శ్రీనివాస్, సురేందర్, దయాకర్, ఆసిఫ్, కలీం, కార్యకర్తలు పాల్గొన్నారు.

బోథ్, జనవరి 30 : బోథ్‌లోని గాంధీ చౌక్‌లో గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని, ప్రజలకు హామీలు ఇచ్చి మోసం చేసిందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి రాజు, ఆత్మ మాజీ చైర్మన్ సుభాష్, మాజీ సర్పంచ్‌లు సురేందర్ యాదవ్, శ్రీధర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాయల్, యూత్ ప్రెసిడెంట్ ప్రవీణ్, కన్గుట్ట గ్రామాధ్యక్షుడు ప్రశాంత్, నాయకులు సోమన్న, లక్ష్మణ్, రమణ గౌడ్, యానయ్య, రమణ పాల్గొన్నారు.

ఇచ్చోడ(సిరికొండ), జనవరి 30: సిరికొండలో కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు 420 హామీలు-420 రోజులు కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత పాలనను నిరసిస్తూ గురువారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకుడు పెంటన్న వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సూర్యకాంత్, రోహిదాస్, విజయకుమార్, సునీల్, ఉత్తమ్, మల్లేశ్, నర్సయ్య, రాజు, కృష్ణయ్య, బాబు, నర్సింహులు, రాజేశ్, అక్తర్, రాయమల్లు, దత్తు, లక్ష్మన్న, నారాయణ, ఇస్తారి, ప్రభాకర్, పటేల్, మల్లారెడ్డి, లస్మన్న, మాధవ్ పాల్గొన్నారు.

### గుడిహత్నూర్‌లో నిరసన

గుడిహత్నూర్, జనవరి 30 : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ గుడిహత్నూర్‌లో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తిరుమల్‌గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో అంబేద్కర్ విగ్రహం వద్ద గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పవార్ రవి నాయక్, మాధవ్, జాదవ్ భీంరావ్ నాయక్, ససానే సిద్ధార్థ్, రాము, ఖలీల్, గౌస్, నక్క భూమన్న, పైతానే విఠల్, సదానంద్, భువనేశ్వర్, దోమకొండ సుధాకర్ పాల్గొన్నారు.

ఉట్నూర్, జనవరి 30: హామీలు అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వానికి కళ్లు తెరిపించాలని కోరుతూ మాజీ వైస్ ఎంపీపీ సలీం, బీఆర్ఎస్ నాయకుడు కాటం రమేశ్, బీఆర్ఎస్వీ నాయకులు ధరణి రాజేశ్, కేంద్రే రమేశ్, మాజీ ఉప సర్పంచ్ సత్తన్న గురువారం ఉట్నూర్‌లోని వినాయక్ చౌక్‌లో గాంధీజీ చిత్రపటానికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో నాయకులు ఖదీర్, భూమన్న, అన్వేశ్, పాండురంగ్, గిరి నాయక్, సురేశ్, శ్రీకాంత్, కార్యకర్తలు పాల్గొన్నారు.

నార్నూర్, జనవరి 30 : నార్నూర్‌లోని గాంధీచౌక్ వద్ద బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ‘ గోవిందా గోవిందా రేవంత్‌రెడ్డి గోవిందా అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సహకార సంఘం చైర్మన్ సురేశ్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నేరవేర్చలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అన్యాయం చేస్తుందన్నారు. అనంతరం గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ జాదవ్ చంద్రశేఖర, సర్పంచ్‌ల సంఘం మాజీ మండలాధ్యక్షుడు ఉర్వేత రూప్‌దేవ్, ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ తొడసం నాగోరావ్, మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్‌ఖాసీం, మాజీ సర్పంచ్‌లు రాథోడ్ విష్ణు, మడావి ముక్తారూప్‌దేవ్, నాయకులు ఫిరోజ్‌ఖాన్, రాథోడ్ దేవికాబాయి, చంద్రశేఖర్, రమేశ్, శివాజీ, సుల్తాన్‌ఖాన్, సుభాష్, ఆడా శ్రీరామ్, అలంఖాన్, ముషా, రాథోడ్ శంకర్ పాల్గొన్నారు.

### కాంగ్రెస్ ప్రభుత్వానికి కళ్లు తెరిపించు బాపూ...

నేరడిగొండ, జనవరి 30 : తెలంగాణ రాష్ట్రంలో అసమర్థ పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కళ్లు తెరిపించు..బాపూ అని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు గురువారం నేరడిగొండలోని గాంధీ విగ్రహానికి పార్టీ శ్రేణులతో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చి నేటికి 420 రోజులు పూర్తయిన వాటిని నెరవేర్చక పోవడం వారి అసమర్థ పాలనకు నిదర్శనమని విమర్శించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చేలా ప్రభుత్వానికి బుద్ధి ప్రసాదించు అని కోరారు. రేవంత్ రెడ్డి పాలనలో పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు మోసపోతున్నారని మండిపడ్డారు. ముందుగా గాంధీ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ శివారెడ్డి, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, మాజీ సర్పంచ్ వెంకటరమణ, మాజీ ఉప సర్పంచ్ దేవేందర్‌రెడ్డి, వీడీసీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కిరణ్, అంబేకర్ పండరి, గులాబ్‌సింగ్, సుజిల్, శ్రీనివాస్ రెడ్డి, రాథోడ్ సురేందర్, కరణ్‌సింగ్, సందీప్, ప్రదీప్, సంతోష్, ప్రతాప్‌సింగ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్, జనవరి 30: బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు గురువారం బజార్‌హత్నూర్‌లోని మహాత్మా గాంధీ చిత్రపటానికి 420 హామీలు అమలు చేయాలని బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు ఫడ్ జ్ఞానేశ్వర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దీసి రమణ, ప్రశాంత్, భూమయ్య, మల్లేశ్, విఠల్, రవి పాల్గొన్నారు.

నిర్మల్ అర్బన్, జనవరి 30: కాంగ్రెస్ ప్రభుత్వం 420 అబద్ధపు హామీలు ఇచ్చి గద్దెనెక్కి అమలు చేయడంలో విఫలమైందని బీఆర్ఎస్ నిర్మల్ నియోజకవర్గ సమన్వయకర్త రాంకిషన్ రెడ్డి దుయ్యబట్టారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు రేవంత్ సర్కార్ 420 హామీలు ఇచ్చి 420 రోజులు గడిచిన నెరవేర్చలేదని పార్టీ నాయకులు నిరసిస్తూ గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. అంతకుముందు గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు డాక్టర్ సుభాష్ రావు, మహేశ్ రెడ్డి, జీవన్, గంద్రత్ రమేశ్, టీఎల్ఎన్ చారి, అక్రమ్ అలీ, రిజ్వాన్ ఖాన్, జుబైర్, మహబూబ్, మసూద్‌ఖాన్ పాల్గొన్నారు.

భైంసా, జనవరి 30 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు పూర్తి చేయనందుకు నిరసనగా భైంసాలోని గాంధీ గంజ్ సమీపంలో గల గాంధీ విగ్రహానికి పార్టీ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఇక్కడ బీఆర్ఎస్ ముథోల్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకురాలు పడకంటి రమాదేవి, నాయకులు పోశెట్టి, సురేశ్, రాజేశ్, నర్సన్న పాల్గొన్నారు.

కుంటాల, జనవరి 30 : కల్లూరు, కుంటాలలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేసే విధంగా కళ్లు తెరిపించాలని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ పడకంటి దత్తు, పార్టీ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షుడు దశరథ్ పెంటవార్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బొంతల పోశెట్టి, పార్టీ మండల ఉపాధ్యక్షుడు మనోహర్, నాయకులు రజనీకాంత్, వంశీకృష్ణ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కుభీర్, జనవరి 30 : కుభీర్ పాత బస్టాండులో గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు నివాళులర్పించారు. కాంగ్రెస్ 420 మోసపూరిత హామీలపై గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఉద్యమ నాయకుడు పుప్పాల పీరాజీ, డాక్టర్ గంధం పోశెట్టి, పోగుల పోతన్న, మాజీ వైస్‌ఎంపీపీ మొహియుద్దీన్, కాశీనాథ్, బాబు, గంగాధర్, కందుర్ దత్తు, సాయినాథ్, దేవన్న కార్యకర్తలు పాల్గొన్నారు.

ఖానాపూర్, జనవరి 30: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పాలన గడిచినప్పటికీ ఏ ఒక్క హామీని అమలు చేయలేదని, కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు పూర్తి చేయనందుకు నిరసనగా ఖానాపూర్‌లో బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయం నుంచి మున్సిపల్ కార్యాలయ ఆవరణ వరకు నాయకులు, కార్యకర్తలు ర్యాలీ తీశారు. మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గౌరికర్ రాజు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఖలీల్, నాయకులు నరేశ్, శేఖర్‌రెడ్డి, ఎర్రన్న, గోపాల్, చంద్రవాస్, రమేశ్ పాల్గొన్నారు.

కడెం, జనవరి 30: బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్‌నాయక్ ఆదేశాల మేరకు గురువారం పార్టీ నాయకులు కడెంలో మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్‌గౌడ్, మండలాధ్యక్షుడు జీవన్‌రెడ్డి, జడ్పీ మాజీ కో-ఆప్షన్ సభ్యుడు రఫీక్‌హైమద్, నాయకులు రంజిత్, రవి, రాజేశ్వర్‌గౌడ్, దేవన్న, మల్లేశ్, రాముగౌడ్, తిరుపతిరెడ్డి, గంగన్న పాల్గొన్నారు.

### బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో...

ఉట్నూర్ రూరల్, జనవరి 30: ఉట్నూర్ మండలంలోని దంతన్‌పల్లి గ్రామంలో బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్ నాయకులతో కలిసి గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నేటికి పూర్తి స్థాయిలో అమలు కాలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తీరును నిరసిస్తూ గాంధీజీ చిత్రపటానికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు సులేమన్‌యాఫై, మాజీ సర్పంచ్ జగన్నాథ్‌రావ్, నాయకులు దినేశ్, సాయి, సాజీద్, నదీం, సురేశ్, నజీర్, తదితరులు పాల్గొన్నారు.


ఉట్నూర్ రూరల్: గాంధీజీ చిత్రపటానికి వినతిపత్రం సమర్పిస్తున్న బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్, నాయకులు


బజార్‌హత్నూర్‌లో..


ఇచ్చోడ: సిరికొండలో ..

# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా


ఇచ్చోడ: ఎమ్మెల్యేను సన్మానిస్తున్న కుంటగూడ గ్రామస్తులు

ఇచ్చోడ(సిరికొండ), జనవరి 30: ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలంలోని కుంటగూడ గ్రామస్తులు బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్‌ను నేరడిగొండలోని ఆయన క్యాంపు కార్యాలయంలో గురువారం కలిశారు. గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. త్రీ ఫేజ్ కరెంట్ సరఫరా చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యేను గ్రామస్తులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంగాధర్, ఎక్బాల్, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### ఆహ్వాన పత్రికను అందించిన కవ్వాల్ లక్ష్మీమాత

నేరడిగొండ, జనవరి 30 : జన్నారం మండలంలోని కవ్వాల్(హాస్టల్ తండా) లో శ్రీ జగదాంబదేవి, సేవాలాల్ మహారాజ్ మందిరాల భూమిపూజకు రావాలని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్‌కు కవ్వాల్ లక్ష్మీమాత ఆహ్వాన పత్రికను అందజేశారు. గురువారం నేరడిగొండలోని ఎమ్మెల్యే నివాసంలో కలిసి వివరించారు. మాజీ సర్పంచ్‌లు సాయిరాం, జాదవ్ రమేశ్, రూప్‌చంద్ పాల్గొన్నారు.

### బాధిత కుటుంబాలకు పరామర్శ

బోథ్, జనవరి 30 : ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం ధన్నూర్ గ్రామానికి చెందిన జక్క రాంరెడ్డి తల్లి, కంతి భోజారెడ్డి తల్లి మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే జాదవ్ అనిల్ పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ గంగారెడ్డి, సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, జక్క శ్రీధర్ రెడ్డి ఉన్నారు.

బజార్‌హత్నూర్, జనవరి 30: బజార్‌హత్నూర్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు చట్ల గజ్జయ్య మామ సూది రాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులను బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల కన్వీనర్ రాజారాం, బోథ్ మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, నాయకులు భూమయ్య, శేఖర్, సురేందర్, చైతన్య, జనార్దన్, భోజన్న ఉన్నారు.

# సేవాలాల్ జయంతి రోజున సెలవు దినంగా ప్రకటించాలి

నేరడిగొండ, జనవరి 30 : ఫిబ్రవరి 15 న నిర్వహించే సేవాలాల్ జయంతి రోజున ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు జాదవ్ మహేందర్ డిమాండ్ చేశారు. గురువారం నేరడిగొండలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం సేవాలాల్ జయంతి రోజున సెలవు దినంగా ప్రకటించక పోతే రాష్ట్రంలోని లంబాడీలతో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం లంబాడీలపై చిన్నచూపు చూస్తోందని మండిపడ్డారు. ఈ విషయమై ప్రభుత్వం ఆలోచించాల్సిన అవసరముందన్నారు. సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి పాండునాయక్, మండల ఇన్‌చార్జి సందీప్ నాయక్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, లంబాడీ నాయకులు పాల్గొన్నారు.

## జైనథ్ సివిల్ సప్లయ్ గోదాం తనిఖీ

జైనథ్, జనవరి 30: జైనథ్‌లోని పౌర సరఫరాల శాఖ గోదాంను ఆదిలాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ శ్యామలాదేవి తనిఖీ చేశారు. బియ్యం నిల్వలను గోదాం పరిసరాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు సలహాలు చేశారు. వ్యర్థ బియ్యాన్ని వేలం వేయాలని సూచించారు. ఆమె వెంట మండల డిప్యూటీ తహసీల్దార్ రాథోడ్ రాజేశ్వరి, సివిల్ సప్లయ్ డీటీ త్రియంబకేశ్వర్, కార్మికులు, సివిల్ సప్లయ్ బ్బంది పాల్గొన్నారు.

## ఖానాపూర్ తహసీల్దార్‌గా సుజాత రెడ్డి

ఖానాపూర్ టౌన్, జనవరి 30: ఖానాపూర్ తహసీల్దార్‌గా సుజాతరెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. కడెం తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన సుజాతరెడ్డి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ తహసీల్దార్‌గా పని చేసిన మామిడి శివరాజ్ నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ సుజాతరెడ్డికి కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు సకాలంలో పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆమె తెలిపారు.

## షాపులో దొంగతనం

భైంసాటౌన్, జనవరి 30: మహగాం గ్రామంలో గురువారం దొంగతనం జరిగింది. రూరల్ సీఐ నైలు తెలిపిన వివరాల ప్రకారం ..శంకర్ పార్డి (బీ)కి వెళ్లే మార్గంలో రోడ్డు పక్కన షాపు నడుపుతున్నాడు. ప్రతి రోజూ మాదిరి అతను షాపుకు వెళ్లాడు. షాపులో గ్యాస్ సిలిండర్, నగదు కనిపించలేదు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. షాపులోని సీసీ కెమెరాల సాయంతో దొంగను పట్టుకున్నారు. కుభీర్ మండలం చాతా వాసిగా గుర్తించారు. అతడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలిస్తున్నామని సీఐ తెలిపారు.

## కుష్ఠు నివారణకు చర్యలు

నార్నూర్, జనవరి 30 : స్పర్శ కుష్ఠు వ్యాధి నివారణకు చర్యలు తీసుకుంటున్నామని ఆరోగ్య పర్యవేక్షకుడు చౌహాన్ చరణ్‌దాస్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలంలోని కొత్తపల్లి(హెచ్), నార్నూర్, జామడ, బలాన్‌పూర్, గుంజాల ఆరోగ్య ఉపకేంద్రాల పరిధిలో మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా జాతీయ స్పర్శ కుష్ఠు నివారణ దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. గ్రామస్తులు, విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు జాదవ్ ఆనంద్‌రావ్, విజేశ్, లత, చౌహాన్ స్నేహ, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## పరామర్శ

కుంటాల, జనవరి 30 : నిర్మల్ జిల్లా కుంటాల మండలంలోని అందకూర్‌లో మాజీ సర్పంచ్ కొత్తపల్లి బుచ్చన్న తల్లి నర్సమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాల చారి గురువారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ దశరథ్, నాయకులు ఉన్నారు.

## ఆర్జీయూకేటీలో జాతీయ పరిశుభ్రత దినోత్సవం


ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు

ముథోల్, జనవరి 30 : నిర్మల్ జిల్లా బాసర ఆర్జీయూకేటీలో గురువారం జాతీయ పరిశుభ్రత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ గోవర్ధన్ మాట్లాడుతూ శారీరక, మానసిక ఉల్లాసాన్ని కాపాడుకోవడంలో పరిశుభ్రత పాత్రను వివరించారు. విద్యార్థులు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉపాధి శిక్షణ అవగాహన

కడెం, జనవరి 30: నిర్మల్ జిల్లా కడెంలోని ఎంపీడీవో కార్యాలయంలో కడెం, దస్తురాబాద్ మండలాలకు చెందిన దివ్యాంగులకు ఉపాధి శిక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సట్టి సాయన్న మాట్లాడుతూ క్యాడర్ ఎనెబుల్ ఇండియా టీడీఆర్డీవో ఎన్‌జీవోల ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉపాధి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఎస్‌బీఐ, ఆర్‌సెట్టి ఉట్నూర్‌లో పది రోజుల పాటు శిక్షణ అనంతరం ఉపాధి కల్పించడంతో పాటు, రుణాలు మంజూరు చేయిస్తామని అన్నారు. కార్యక్రమంలో క్యాడర్ సంస్థ డైరెక్టర్ హరిబాబు, ఎనెబుల్ ఇండియా సంస్థ డైరెక్టర్ మల్లికార్జున్, దివ్యాంగుల సంఘం నాయకులు గంగన్న, రామన్న, నరేశ్, శేఖర్, గణేశ్, బుచ్చవ్వ, వెంకటమ్మ పాల్గొన్నారు.

## ఏఐబీఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

నార్నూర్, జనవరి 30 : ఆదిలాబాద్ జిల్లా నార్నూర్‌లో ఆలిండియా బంజారా సేవ సంఘ్ నాయకుల ఆధ్వర్యంలో ఏఐబీఎస్ఎస్ సంఘం 73వ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. సంఘం జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జాదవ్ రెడ్డి నాయక్, మండలాధ్యక్షుడు చంద్రశేఖర్, సహకార సంఘం చైర్మన్ సురేశ్, నాయకులు సంజీవ్‌నాయక్ పాల్గొన్నారు.